## రేషన్‌కార్డుల జారీప్రక్రియ నిరంతరం

**గ్రామసభలో తహసీల్దార్ గౌతమ్‌కుమార్**

**మొయినాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపట్టిన రైతు నాలుగుపథకాలు ప్రారంబించేందుకు సిద్ధమైంది, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త రేషన్‌కార్డులు ఇందిరమ్మ ఇళ్ళు, రైతుభరోసా పథకాలకు ప్రస్తుతం లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మండలాలవారికి రెవెన్యూ, వ్యవసాయ అధికారులు రైతుభరోసా కోసం భూములసర్వే నిర్వహించారు. కొత్త రేషన్‌కార్డుల జాబితా రావడంతో గ్రామాల్లో ఇంకా చాలామంది అర్హులైన లబ్దిదారులకు రాలేదని రేషన్‌కార్డుల జాబితాలో పేర్లు లేకపోవడంతో ఆందోళనకు గురౌతున్నారు. ఈసందర్భంగా తహసీల్దార్ గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని, తిరిగి గ్రామసభల్లో దరఖాస్తు చేసుకొవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ సుజీత్‌రెడ్డి, ఎఈవో సునీల్, గ్రామ కార్యదర్శి వెంకేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## ఎంపిపై పోచారం ఐటి కారిడార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:**
కొర్రెముల ఏకశిలానగర్‌లో మంగళవారం తమపై ఎంపి ఈటల రాజేందర్‌తోపాటు మరికొందరు దాడికిపాల్పడగా వారిపై చర్యలుతీసుకోవాలని కోరుతూ పోచారం ఐటి కారిడార్ పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. ఎంపి ఈటల రాజేందర్ ప్లాట్ల కొనుగోలుదారులతోపాటు బిజెపి కార్యకర్తలతో కలిసి ఏకశిలానగర్ వెంచర్‌లో పర్యటించే కార్యక్రమంలో తమపై అకారణంగా దాడికి పాల్పడినారని బాధితులు గ్యార ఉపేందర్, మహ్మద్ రఫీక్‌లు పోచారం ఐటి కారిడార్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదులో పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, మాజీ ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డి, శివారెడ్డి, న్యాయవాది జుబేద్‌లతోపాటు మరికొందరు దాడికిపాల్పడి కొట్టినట్లు తెలిపారు. తమకు ఫిర్యాదు అందిందని మల్కాజ్‌గిరి ఎసిపి చక్రపాణి తెలిపారు. విచారణజరిపి చర్యలుతీసుకుంటామని ఎసిపి పేర్కొన్నారు. గాయపడినవారిలో రఫీక్ గాంధీ ఆస్పత్రిలో చేరగా మరొకరు స్థానిక ఆస్పత్రిలో వైద్యసేవలు పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## అత్యాశే సైబర్ నేరగాళ్ల ఆయుధం

**-వికారాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ ప్రశాంత్‌రెడ్డి**

**వికారాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:**
అత్యాశకు పోతే అకౌంట్లో డబ్బులు ఖాళీ అవుతాయని, మన ఆశ, అత్యాశలే సైబర్‌నేరగాళ్ళ అయుధాలని వికారాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సైబర్ నేరగాళ్ళను ఉద్దేశించి ప్రజలకు తగుసూచనలు తెలియజేస్తూ ఆధికారిక ప్రకటన విడుదలచేశారు. విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీయాత్రలకు పంపుతామని, రకరకాల మాయమాటలతో ఆఫర్లు పెడతారని వారి ఉచ్చులో పడరాదని పేర్కొన్నారు. ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువమందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధికమొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్తకొత్త టెక్నిక్‌లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారని తెలిపారు. ఇలాంటి నూతన స్కీంల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఎటువంటి సంబంధంలేని వాళ్ళు ఏవిధమైన ఆర్థికప్రయోజనం ఊరికే చెయ్యరని, నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మనదగ్గరి, మనద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే సైబర్ నేరగాళ్ళపని అని తెలిపారు. మొబైల్‌ఫోన్లను చూసేవారు ఫేస్‌బుక్, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఈమెయిల్, ఫోన్‌కాల్‌ల ద్వారా దృష్టిని ఆకర్షించేవాటికి ఎట్టిపరిస్థితుల్లో లొంగరాదని సూచించారు. తొందరపడి బాధలను, నష్టాల ం కొనితెచ్చుకోరాదని. అన్ని జాగ్రత్తలు తీసుకున్నా సైబర్‌నేరగాళ్ళ చేతిలో మోసపోతే, క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కి ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. సంబంధిత వెబ్ సైట్ ద్వారా, సమీప పోలీస్‌స్టేషన్‌లో వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు

**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్**



వార్డుసభలో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జనవరి 21, ప్రభాతవార్త:**
రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమపథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుతుందని, వాటిపంపిణీ కోసం లబ్దిదారుల ఎంపికకు నిర్వహిస్తున్న ప్రజాపాలన వార్డుసభల్లో, గ్రామసభల్లో లబ్దిదారుల జాబితాలపై అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకరావాలని గ్రామస్థులకు, గ్రామపెద్దలకు, ప్రజలకు మేడ్చల్ జిల్లాకలెక్టర్ గౌతమ్ సూచించారు. మంగళవారం శామీర్‌పేటమండలం తూంకుంట మున్సిపాల్టీలోని ఉప్పరిపల్లి 2వవార్డు ప్రజాపాలన వార్డుసభలో జిల్లాకలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు. ఆతరువాత బొమ్మరాసిపేట్ గ్రామసభలోనూ కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగ అందించే రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమపథకాల అర్హుల ఎంపికకోసం నిర్వహిస్తున్న గ్రామసభలలో, వార్డుసభలలో ప్రదర్శనలో ఉంచిన జాబితాలను ఒకసారి సరిచూసుకోవాలని ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామస్థులు, గ్రామపెద్దలు అధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. ఎలాంటి సాగుభూమిలేకుండా 2023-24సంవత్సరంలో కనీసం 20రోజులు కూలీపనిచేసిన కుటుంబాలను గుర్తించామన్నారు. కొత్త రేషన్‌కార్డుల కోసం వచ్చిన ధరఖాస్తులను సమగ్రపరిశీలన జరిపి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈవిషయంలో ప్రజలు ఎలాంటి అపోహాలు, అనవసర ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. గ్రామసభల్లో ధరఖాస్తులు అందజేయవచ్చని వీలుపడినవారు ఈనెల 26వతేదీ తరువాత ఎపుడైనా మండల కార్యాలయంలో ప్రజాపాలన సేవాకేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జతచేసి ధరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, ఎంపిడిఓ మమతాబాయి, సంబంధిత అధికారులు, పలువురు వార్డు ఆఫీసర్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**-అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**



ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**కొడంగల్, జనవరి 21, ప్రభాతవార్త:**
అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందిండమే ప్రభుత్వలక్ష్యమని జిల్లా అదనపుకలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. మంగళవారం కొడంగల్ మున్సిపల్‌పరిధిలోని 8వవార్డుతోపాటు మండలంలోని సంగాయపల్లిగ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఈనెల 26నుంచి అమలుచేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ తదితర సంక్షేమపథకాలను లబ్దిదారులకు అందించడం జరుగుతుందన్నారు. భూమిలేని రైతుకూలీలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా ద్వారా ప్రభుత్వం రూ.12వేల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, వివిధశాఖల అధికారులతోపాటు ఆయావార్డుల కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**-జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి**

**వికారాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాదాల నివారణకు కృషిచేయాలని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం జాతీయరోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా కొండా బాలకృష్ణరెడ్డి ఫంక్షన్‌హాల్లో అవగాహనాసదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసువారు చేపట్టే కార్యక్రమాలకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని కోరారు. జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమనిబంధనలు పాటిస్తూ పోలీసువారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అధికంగా రోడ్డుప్రమాదాలు జరిగే ప్రదేశాల(బ్లాక్‌స్పాట్స్)ను గుర్తించి అక్కడ సంబంధితశాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణాచర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అన్నిశాఖల సమన్వయంతో వికారాబాద్‌జిల్లాలో ట్రాఫిక్‌సమస్యను, పార్కింగ్‌సమస్యను పరిష్కరించేవిధంగా చర్యలుచేపడతామని తెలిపారు. వ్యాపారస్థులు, ఆటో డ్రైవర్లు, పట్టణప్రజలు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీస్‌వారి సూచనలను పాటించాలన్నారు. అన్నిశాఖలవారు సమష్టిగా ట్రాఫిక్‌నియంత్రణ, రోడ్డుప్రమాదాల నివారణకు కృషిచేయాలని సూచించారు. అనంతరం జాతీయరోడ్డు భద్రత ఉత్సవాలకు సంబంధించిన ప్రతిజ్ఞచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి పి.వెంకట్‌రెడ్డి, వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంవిఐ జోసెఫ్, వికారాబాద్ సిఐ భీమ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాజకీయచరిత్రలో దురుసుగా ప్రవర్తించలేదు

**-ఎంపి ఈటల రాజేందర్**

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:**
తన ఇరవైయేండ్ల రాజకీయచరిత్రలో ఎవరిపట్ల దురుసుగా ప్రవర్తించలేదని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. పోచారం మున్సిపల్ కొర్రెముల ఏకశిలానగర్ వెంచర్‌లో బాధితులపక్షాన మద్దతు తెలిపేందుకు విచ్చేసిన ఎంపి రియల్ వ్యాపారి అనుచరులు ఇరువురిపట్ల దురుసుగా ప్రవర్తించడంతో గొడవ పెద్దదైంది. రియల్ వ్యాపారి అనుచరుడి చెంపపైకొట్టిన సందర్భంగా కొంత వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. ఆకస్మాత్తుగా జరిగిన సంఘటనతో సాయంత్రంవరకు అక్కడే ప్లాట్ల యాజమానులకు మద్దతు తెలిపారు. అనంతరం ఎంపి మాట్లాడుతూ తనరాజకీయచరిత్రలో ఇలాంటివి చోటుచేసుకోలేదని అన్నారు. బాధితులపక్షాన బిజెపి అండగా ఉండి పోరాడుతోందని అన్నారు. వారికి న్యాయం జరిగేంతవరకు బిజెపి అండగా ఉంటుందని అన్నారు.

# ఖనిజానికి కష్టకాలం!

- లీజు, రాయల్టీల మాట నీటిమూట
- గనుల్లో తవ్వకాలు నిలిపివేత
- ఆగిపోయిన నాపరాయి రవాణా
- కర్ణాటక వాహనాలు బంద్
- పరిశ్రమల వద్ద సిసి కెమెరాలు పెట్టాలంటున్న సర్కార్
- త్వరలో సిఎం, స్పీకర్, ఎమ్మెల్యే ముందుకు సమస్య


నాపరాయి గనులు

**ప్రభాతవార్త, జనవరి 21, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:**
దశాబ్దాలుగా ఏకధాటిగా సాగిన నాపరాయి పరిశ్రమ ఒక్కసారిగా ఆగిపోయింది. లక్షలమందికి అన్నంపెట్టిన రాయికి ఎన్నడూరాని కష్టం వచ్చిపడింది. ప్రభుత్వవిధానాలు, కొంతమంది అక్రమ వ్యాపారుల కారణంగా గనులపై ఆధారపడిన వలసకూలీల, చిరువ్యాపారుల బతుకులు ప్రశ్నార్థంగా మారాయి. ఉభయ తెలుగురాష్ట్రాలలో నాపరాయి గనులకు ప్రసిద్ధిగాంచిన వికారాబాద్‌జిల్లాలో రెండురోజులుగా ఖనిజాల తవ్వకాలు నిలిపివేశారు. ఈజిల్లా నుంచి యేటా 80 కోట్లరూపాయల వరకు ఖనిజాలద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతోంది. సిమెంట్ పరిశ్రమలకు ఇచ్చిన లీజులు మినహాయించి చిరువ్యాపారులు, వడ్డెరలకు ఇచ్చే లీజులకు అనేక కొర్రీలు పెట్టింది. ప్రభుత్వ గనిభూములకు, పట్టాభూములకు లీజులు ఇవ్వడంలో జాప్యం జరుగుతోంది. ఒకవేళ పట్టాభూముల్లో ఎకరా గనికి లీజులు ఇవ్వాలంటే వ్యాపారికి తడిసిమోపెడు అవుతోంది. ఎకరా గనికి లీజు పొందాలంటే రూ.14లక్షలవరకు వ్యయం అవుతోంది. సెక్యూరిటీ డిపాజిట్, పర్యావరణ అనుమతులు, రాయల్టీ తదితర వాటికి పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుంది. ఇటీవల గ్రీన్ ట్రిబ్యునల్ ద్వారా అనుమతులు పొందాలనే నిబంధనలు అడ్డంకిగా మారింది. గతంలో ఒక ఎకరా గనిభూమి లీజుకు రూ.2లక్షలు మాత్రమే ఉండేది. ప్రస్తుతం లీజువేసే అప్లికేషన్ ధరావతు రూ.లక్ష, రూ.4లక్షలు డిపాజిట్, ఈసీకి లక్షన్నర, సెక్యూరిటీ డిపాజిట్ రూ.2లక్షలు, డెడ్ ఎండ్‌కు రూ.2లక్షలు, పర్యవేక్షణకు రూ.60వేలు నిర్ణయించారని సమాచారం. ఇంత మొత్తం చెల్లించినా గనులు తవ్వేందుకు వాతావరణం కూడా అనుమతించాలి. రాయల్టీ మనవద్ద 100చదరపు అడుగులకు రూ.2700 ఉండగా పక్కనే ఉన్న కర్ణాటకలో రూ.800 మాత్రమే ఉండటం గమనార్హం. కర్ణాటక నుంచి తాండూరుకు కేవలం 10 కిలోమీటర్ల దూరంలోగల కర్ణాటక నుంచి నిత్యం నాపరాయి రవాణా జరుగుతుంది. అయితే, భారీవర్షాల వల్ల ఈసారి కూడా గనుల్లో నీరు నిండిపోయింది. తరుగు తీసి గనులు తవ్వేందుకు వ్యాపారులకు పెద్దమొత్తంలో ఖర్చు అవుతుంది. తీరా మార్కెట్లో నాపరాయికి ఆర్డర్లు రావడంలేదు. ఫలితంగా చాలామంది వ్యాపారులు తమ పరిశ్రమలు మూసుకున్నారు. గనుల్లోకూడా రాతి తవ్వకాలు నిలిచిపోయాయి. గత నాలుగైదునెలలుగా ఆర్డర్లులేక వ్యాపారులు పరేశాన్ అవుతున్నారు. కూలీలకు అడ్వాన్సుల రూపంలో పెద్దమొత్తంలో నగదుచెల్లించిన వ్యాపారులు అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అయినా అతికష్టమ్మీద దందాచేస్తున్న తరుణంలో ఇటీవల ప్రభుత్వం కొత్తనిబంధనలతో వ్యాపారులపై పిడుగు పడినట్లయింది.

**కొత్త నిబంధనలు...**
కొంతమంది స్థానికేతర, స్థానిక బడావ్యాపారులు పాత లీజులపైనే తవ్వకాలు చేపట్టారు. కొంతమంది దౌర్జన్యంగా దందాలు చేపట్టారు. నిరుడు నుంచి ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పడిపోయింది. సిమెంటు పరిశ్రమలు మినహాయిస్తే లీజులు, రాయల్టీల రూపేణా రూ.10కోట్లకు మించడంలేదని సమాచారం. దాంతో ప్రభుత్వం గనులు, భూగర్భవనరుల అధికారులపై సీరియస్ అయింది. ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడిమెదక్, భువనగిరి జిల్లాల్లో పలుచోట్ల అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ ఉమ్మడిజిల్లాల పరిధిలో ఐదుజిల్లాలలో గనులు విస్తరించి ఉన్నాయి. గని యజమానులు, పాలిషింగ్ యూనిట్ల యజమానులు తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. 24గంటలూ కెమెరాలు పనిచేసేలా చొరవతీసుకోవాలని, ఎక్కడైనా అవి పనిచేయకుంటే కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు స్పష్టంచేశారు. ఇప్పటికే అక్రమంగా విద్యుత్ కనెక్షన్లను తొలగించారు. ఇంకా పలుచోట్ల తొలగించాల్సి ఉంది. కెమెరాల ఏర్పాటుకు చాలామంది వ్యాపారులు వెనుకంజవేసినట్లు సమాచారం. గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూములలో చాలామంది లీజులులేకుండా గనులు తవ్వకాలు జరుపుతున్నారు. వాటిని కూడా నిలిపివేయాలని ఆదేశించారు. గనులశాఖ ఉన్నతాధికారులు ఆఫీసులోనే ఉంటూ పర్యవేక్షించేలా రవాణా లారీలకు, యంత్రాలకు ఆధునిక సాంకేతికత అమర్చుకోవాలని స్పష్టంచేశారు. వీటిలో ఏ ఒక్కటిలేకున్నా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల వ్యాపారులతో సమావేశమైన అధికారులు ఈనిబంధనలపై ఆదేశాలు జారీచేశారు. దాంతో చాలామంది వ్యాపారులు వ్యతిరేకించినట్లు సమాచారం. కరణ్‌కోట, మల్కాపూర్, ఒగీపూర్ ప్రాంతాల నుంచి గనుల తవ్వకాలు, రవాణా నిలిపివేశారు. తక్కువ రాయల్టీలతో మనరాష్ట్రంలోకి ప్రవేశించే కర్ణాటక వాహనాలను కూడా సోమవారం బంద్‌చేశారు. ఈరెండురాష్ట్రాల వ్యాపారులు త్వరలో స్పీకర్ ప్రసాద్‌కుమార్, తాండూరు ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డిని కలిసి తమగోడు వినిపించేందుకు సిద్ధమైనారు. ఎన్నికల సందర్భంగా నాపరాయి పరిశ్రమకు చేయూతనిస్తామని హామీ ఇచ్చి నేడు కఠినంగా వ్యవహరించడం పట్ల వారు పెదవి విరుస్తున్నారు. రాయల్టీలు తగ్గిస్తామని ఎన్నికల హామీ నెరవేర్చాలని అంటున్నారు. కొత్తలీజులకు కొర్రీలు పెట్టకుండా..సెక్యూరిటీ డిపాజిట్లను తొలగించాలని అంటున్నారు.

# సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియ

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 21, ప్రభాతవార్త:**
సంక్షేమ పథకాల అమలు నిరంతరప్రక్రియగా కొనసాగుతుందని జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ స్పష్టంచేశారు. మంగళవారం వికారాబాద్ మండలం గొట్టిముక్కలగ్రామంలో రైతువేదికనందు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 26నుండి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేయనున్న సంక్షేమపథకాల గురించి గ్రామస్థులకు వివరించారు. ఈపథకాల కింద అర్హుల ను గుర్తించేందుకువీలుగా క్షేత్రస్థాయి పరిశీలననిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తుచేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైనభూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగుచేస్తున్న ప్రతిరైతుకు ప్రభుత్వం రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగుభూమి లేని వ్యవసాయ కూలీకుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రెండువిడతల్లో సాలీనా 12వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగుభూమిలేకుండా, 2023-24 ఆర్థికసంవత్సరంలో కనీసం 20రోజులు పనిచేసిన కుటుంబాల ం అర్హులుగా గుర్తించామ న్నారు. కొత్త రేషన్‌కార్డుల కోసం వచ్చిన ధరఖాస్తులను సమగ్ర పరి శీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హుల ను నిర్ధారించామని తెలిపారు. ఆయాపథకాల కింద ఇప్పటివరకు దరఖా స్తులు చేసుకోనివారితోపాటు, అర్హతకలిగి లబ్దిదారుల జాబితాలో పేర్లులేనివారి నుండి అర్జీలు స్వీకరిస్తామన్నారు. రేషన్‌కార్డుల జారీ, తదితర పథకాల కోసం అర్హతకలిగినవారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈసందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈవిషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురికావాల్సిన అవసరంలేదని అన్నారు. గ్రామసభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు మండల కార్యాలయాలలోని ప్రజాపాలన సేవాకేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతిదరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమపథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. గ్రామసభలో మండల తహసీల్దార్ లక్ష్మినారాయణ, పంచాయతీసెక్రటరీ మధుకర్‌రెడ్డి, స్థానిక అధికారులు,



ప్రజాపాలన గ్రామ సభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

## ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

**-పాలమాకుల జంగయ్య, సిపిఐ జిల్లా కార్యాదర్శి డిమాండ్**

**మొయినాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:**
తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరుగ్యారంటీలను వెంటనే అమలుచేయాలని సిపిఐ జిల్లాకార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్‌చేశారు. ఈనెల28న జరిగే సిపిఐ చేవెళ్ల నియోజకవర్గం కార్యాకర్తల సమావేశం విజయవంతం చేయాలన్నారు. మంగళవారం మండలంలోని సజ్జన్‌పల్లిగ్రామంలో కౌన్సిల్ సమావేశం మండల కార్యాదర్శి కె.శ్రీనివాస్ అద్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మహిళాసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, మొయినాబాద్ మండలకార్యదర్శి కె.శ్రీనివాస్, మాజికార్యదర్శి ఎం.మోహన్‌రెడ్డి, ఆర్.సత్యనారణనగౌడ్, పులగల మల్లేష్, ఎం.వెంకటయ్య, కె.రత్నం ఎండి జలీల్ ఎండీ జాంగిర్, ఎస్పి బాల్‌రాజ్‌గౌడ్, వడ్డ రాములు, ఎస్.వెంకటేష్, పి.సురేందర్‌రెడ్డి, కుమ్మరి చంద్రకళ, పిన్న మోనేమ్మ, పి.శ్యామ్‌సుందర్, కె.లక్ష్మణ్, జిఎల్ రామచెందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

**కొడంగల్, జనవరి 21, ప్రభాతవార్త:**
కొత్తగా పాస్‌పుస్తకాలు వచ్చిన రైతులు రైతుభరోసాపథకానికి ధరఖాస్తుచేసుకోవాలని కొడంగల్ ఏఓ బి.పూజా సూచించారు. మంగళవారం అమె విలేకరులతో మాట్లాడుతూ 01జనవరి2025 వరకు కొత్తగా పాసుపుస్తకాలు పొందిన రైతులు అన్‌లైన్‌లో డిఎస్ అయినవారు ఒక్కసారి కూడా రైతుభరోసాకు ధరఖాస్తు చేసుకోని రైతులు తక్షణమే రైతుభరోసాపథకానికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకుగాను ధరఖాస్తు, భూమి పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను జతపరచాల్సి ఉంటుందన్నారు. ఇంతకుముందు రైతుభరోసా వచ్చి ఉన్న రైతులు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

# మొగిలిగిద్ద అభివృద్ధిపై సమాలోచనలు

- జిల్లా కలెక్టర్‌ను కలుసుకున్న ఎమ్మెల్యే శంకర్
- గ్రామాభివృద్ధిపై గ్రామస్థులతో ప్రొఫెసర్ హరగోపాల్ చర్చ
- ఈనెల 31న ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లు
- సుమారు రూ.80 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రణాళికలు..?


కలెక్టర్ నారాయణరెడ్డితో సమావేశమైన ఎమ్మెల్యే శంకర్, ప్రొఫెసర్ హరగోపాల్, తదితరులు

**షాద్‌నగర్, జనవరి 21, ప్రభాతవార్త:**
150 సంవత్సరాల ఘనచరిత్ర గల రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరు కానుండడంతో గ్రామాభివృద్ధిపై పలువురు సమాలోచనలు జరుపుతున్నారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి గ్రామాన్ని సందర్శించి గ్రామపెద్దలతో సమావేశమయ్యారు. తాజాగా మంగళవారం జిల్లాకలెక్టర్ నారాయణరెడ్డిని మరోసారి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రొఫెసర్ హరగోపాల్, తదితర గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేకంగా కలుసుకున్నారు. గ్రామాభివృద్ధిపై సమాలోచనలు జరిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాక సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు అంశాలతోపాటు పాఠశాల అభివృద్ధి ఇతర అంశాల గురించి ప్రధానంగా చర్చించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రొఫెసర్ హరగోపాల్ గ్రామ అభివృద్ధికి సంబంధించిన కొన్ని ప్రణాళికలను జిల్లాకలెక్టర్ నారాయణరెడ్డితో సమాలోచనలు జరిపారు. ఇందులో ప్రధానంగా చరిత్రకలిగిన పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం, ప్లే గ్రౌండ్, ఆర్‌వో ప్లాంట్ వంటి సౌకర్యాలతో 1150 సామర్థ్యంతో కొన్న పాఠశాల భవన స్థలం(ఒక ఎకరం)లో నిర్మాణం, తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం పాఠశాల భవన నిర్మాణాలపై చర్చలు జరిపారు. ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థుల కోసం బాలుర, బాలికల హాస్టల్స్ విడివిడిగా నిర్మించేందుకు ఆలోచనలు జరిపారు. అదేవిధంగా అంగన్‌వాడీ భవనం, 200 మంది విద్యార్థుల సామర్థ్యంతో అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, పాత బాలురహాస్టల్, గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం, మినీ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్, కమ్యూనిటీ హాల్, గిద్దకట్ట వద్ద మినీ ట్యాంక్ బండ్, నీటి సరఫరా ప్రస్తుతం ఉన్న బోర్‌వెల్ నుండి ఈఎల్ఎస్ఆర్ వరకు పంపింగ్ మెయిన్, అంతర్గత రోడ్లు, 16 కి.మీ. డ్రెయిన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (0.8 ఎంఎల్‌డీ కెపాసిటీ - ప్రకృతి ఆధారిత), స్టార్మ్ వాటర్ డ్రైనేజీ సిస్టమ్, వీధి దీపాలు, హైమాస్ట్ లైట్ తదితర సౌకర్యాలు దాదాపు రూ.70 నుండి రూ.80 కోట్ల నిధులతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఒక ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. ఈకార్యక్రమంలో గ్రామస్థులు శ్యాంసుందర్‌రెడ్డి, డీలర్ మల్లేష్, సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా పలువురికి గాయాలు


ప్రమాదంలో గాయపడిన వారు, బోల్తా పడిన ఆటో

**షాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:**
ఆటో అదుపుతప్పి బోల్తాకొట్టడంతో పలువురికి గాయాలైన సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఈట్అండ్‌ప్లే హోటల్ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల మేరకు... సర్దార్‌నగర్ నుండి షాబాద్ వైపు వస్తున్న ఆటో (ఏపి22టిఏ3752) అదుపుతప్పి బోల్తాకొట్టింది. ఈ ప్రమాదంలో కుమ్మరిగూడ గ్రామానికిచెందిన కుమ్మరి ఎల్లయ్య, కొమరబండ గ్రామానికిచెందిన గంధం రాములు తీవ్రంగా గాయపడ్డారు. అలాగే చర్లగూడ గ్రామానికిచెందిన సాయిలమ్మ, ఆటో డ్రైవర్ రాములు, ముద్దెంగూడ గ్రామానికిచెందిన రాజు, కుమ్మరికూడా గ్రామానికిచెందిన పద్మమ్మలకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదస్థలాన్ని స్థానిక సిఐ కాంతరెడ్డి పోలీస్‌సిబ్బందితో కలిసి సందర్శించారు. 108 సహాయంతో ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఈమేర కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## వార్డు సభలను పరిశీలించిన అదనపు కలెక్టర్



నాగారం వార్డు సభలలో ధరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

**కీసర, జనవరి21, ప్రభాతవార్తః** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు ఆర్‌ఎల్‌నగర్ కాలనీలో జరిగిన ప్రజాపాలన వార్డు సభలను మంగళవారం మేడ్చల్ జిల్లా స్దానిక సంస్దల అదనపు కలెక్టర్ రాధికాగుప్తా పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కమీషనర్ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

### పదవతరగతి విద్యార్దులు శ్రద్దతో చదవాలి

**కీసర, జనవరి21, ప్రభాతవార్తః** పదవతరగతి విద్యార్దులు శ్రద్దతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి పేర్కొన్నారు. మంగళవారం చీర్యాల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఆమే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్న బోజనాన్ని. పదవతరగతి చదువుతున్న విద్యార్దులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శశిధర్, జిహెచ్‌ఎం రవీందర్, ఎంఎన్‌ఓ జమదగ్ని, ఉపాధ్యాయులు శ్రీధర్, శ ˆరత్, మోహన్‌బాబు, శ్ైలజ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామదేవత ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



**నవాబుపేట జనవరి 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎమ్మెల్యే స్వగ్రామం చించల్‌పేటలో నిర్వహిస్తున్న గ్రామదేవత ఉత్సవాల్లో మంగళవారం కూడా చెవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పోతరాజుల వియ్యాసాలు, వివసత్తుల నినాదలతో గ్రామం దద్దరిలింది. గ్రామస్తులు బోనలను సమర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిర్వహకులను ఆయన ప్రసంశించారు.

### హత్య కేసులో వ్యక్తికి జీవిత

**ఖైదుశంకర్ పల్లి, జనవరి 21, ప్రభాతవార్త:** భార్యపై అనుమానంతో హత్య చేసిన వ్యక్తికి రంగారెడ్డి జిల్లా కోర్టు జీవిత ఖైదును విధించినట్లు సిడిఓ సర్దార్ నాయక్ తెలిపారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం మిర్జాగూడ గ్రామం ఇందిరారెడ్డి నగర్ కాలనీ ఫేజ్2లో నివసించే జల్పెట్ మాణిక్యం (48) తన భార్య జల్పెట్ యాదమ్మ (45) ఇతర వ్యక్తులతో అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో ఆమె నిద్రించే సమయంలో ఆమెను రాయితో తలపై కొట్టి హత్య చేశాదన్నారు. ఈ విషయమై 2024 మే 6న మోకిలా పోలీసులు హత్య కేసును నమోదు చేశారన్నారు. ఇన్స్పెక్టర్ బి. వీరబాబు నిందితుడిని అరెస్టు చేసి చార్జ్ షీట్ వేశారని విచారణ జరిపిన గౌరవ రంగారెడ్డి జిల్లా పీడీజే కోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్. శశిధర్ రెడ్డి నిందితుడికి జీవిత ఖైదుతోపాటు రూ. 500 జరిమానాను విధించారన్నారు. ఈ కేసులో ప్రభుత్వ అభియోజకులు శ్రీమతిశోభారాణి, శ్రీవి.వెంకటేశ్వర్లు కీలకపాత్ర పోషించారని వివరించారు.

### కానిస్టేబుల్ పై దాడి కేసులో ఇద్దరి పై కేసు నమోదు

**ధారూరు, జనవరి 21, ప్రభాతవార్త:** కానిస్టేబుల్ పై చేయి చేసుకున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మైలారం గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాందాస్ పై మద్యం మత్తులో మైలారం ముందలి తండాకు చెందిన అంగోత్ బద్య నాయక్ చేయి చేసుకోగా, అక్కడే ఉన్న రమావత్ శ్రీనివాస్ రామ్ దాస్ ను నెట్టాడు. ఈ మేరకు విధుల్లో ఉన్న కానిస్టేబుల్ పై చేయి చేసుకోవడంతో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### ఉచిత శిక్షణ కోచింగ్‌కు దరఖాస్తులు చేసుకోవాలి

రంగారెడ్డి జిల్లా ప్రతినిది,

**హైదరాబాద్, జనవరి 21 ప్రభాతవార్త :** ఆర్.ఆర్.బి, ఎస్.ఎస్.సి మరియు బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సుకు ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని వచ్చే నెల 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని (12)టీజీ బీసి స్టడీ సర్కిళ్లలో నిర్వహించనున్నట్లు టీజీ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అర్హులైన అభ్యర్థులు వచ్చేనెల 9వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,00 లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.2,00,000లోపు ఉండాలన్నారు. అభ్యర్థుల ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని వెల్లడించారు. అర్హులైన అభ్యర్థులకు సర్టిఫికేట్ వేరిఫికేషన్ వచ్చేనెల 12వ తేది నుంచి 14వ తేదీ వరకు ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 040 24071178 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

### 15 గ్రామాలలో వివిధ పథకాల కింద 1348 దరఖాస్తులు స్వీకారం



యాంకి గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తున్న అధికారులు

**ధారూరు, జనవరి 21, ప్రభాతవార్త:** మండలంలోని అల్లిపూర్, అల్లాపూర్, అంపల్లి, హౌస్పల్లి, చింతకుంట, ధర్మాపూర్, దోర్నాల, గడ్డమీది గంగారం, గట్టేపల్లి, హరిదాసు పల్లి, కుమ్మరిపల్లి, మైలారం, మోమిన్ కలాన్, మోమిన్ ఖుర్దు, మున్నూరు సోమరం గ్రామాలలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలలో 1348 దరఖాస్తులు స్వీకరించినట్లు మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్ తెలిపారు. ఇందులో రైతు భరోసా కింద 30, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 236, ఇందిరమ్మ ఇండ్లు కింద 260, కొత్త రేషన్ కార్డుల గురించి 674, రేషన్ కార్డుల కోసం 148 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన పేర్కొన్నారు.

### దౌల్తాబాద్ మండలంలో గ్రామసభలు నిర్వహణ

**దౌల్తాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారంరోజు గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మొత్తం 33 గ్రామ పంచాయితీలలో సోమవారంరోజు 9 గ్రామపంచాయితీలైన నంద్యానాయక్ తాండ, ర్యాలగుట్ట ఈర్లపల్లి, యాంకి, చంద్రకల్, అల్లాపూర్, ఊరగుంట గ్రామపంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహించినట్లు ఎంపీడీఓ తెలిపారు. మొత్తంగా నూతన రేషన్ కార్డులు 77, ఇందిరమ్మ ఇండ్లకు 26, ఈ గ్రామ సభల్లో. ఈ గ్రామ సభల్లో ఇంతవరకు దరఖాస్తు చేసుకొని వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, యువకులు, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తాం

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

- ఇందిరమ్మ ఇంటిలో పారిశుధ్య కార్మికులే మొదటి ప్రాధాన్యం

- ఉపాది పనిదినాలు పూర్తి చేసి భూమిలేని పేదలకే ఇందిరమ్మ ఆత్మీయభరోస



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, జనవరి 21, ప్రభాతవార్త :** అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఆదిబట్ల మున్సిపాలిటీ, చర్లపటేల్ గూడ గ్రామల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికి సంక్షేమ పథకాలు పారద్శకంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పారిశుధ్య కార్మికులు, 40 ఏండ్లలోపు ఒంటరి, వితంతు మహిళలు, వికలాంగులకే మొదటి ప్రాదాన్యతను ఇవ్వనున్నట్లు చెప్పారు. అదేవిదంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోస పథకం గ్రామాల్లో ఉపాధి పథకం పనిదినాలకు పూర్తిచేసి భూమిలేని నిరుపేదలందరికి అందచేయనున్నట్లు చెప్పారు. ఈ పథకంతో ప్రతి సంవత్సరం రూ.12వేలు రెండు విడతల్లో లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయనున్నారు. గ్రామాల్లో ఆదాయం రూ.1.5లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో ఆదాయం రూ.2లక్షల లోపు.. అదేవిదంగా 3.5ఎకరాలు తరి, 7 ఎకరాలు మెట్ట భూముల వరకు ఉన్న వారు రేషన్ కార్డుకు అర్హులనివారిని ఆధికారులు సర్వే చేసి అందజేయనున్నట్లు వివరించారు. సాగుకు యోగ్యం గలప్రతి ఎకరాకు రైతు భరోసను అందజేయనున్నట్లు తెలిపారు. రాజాకీయాలకు అతీతంగా పరిపాలన చేస్తామని.. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అమలయ్యేల చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ప్రజలకు హామీనిచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు రానున్నాయని తెలిపారు. మొదటి విడతలు రానివారు అధైర్య పడొద్దు... మరో విడతలోవారికి అవకాశం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంత రెడ్డి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో అదిభట్ల మున్సిపాలిటీ ఛైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్ రెడ్డి, ఉప్పరిగూడ పిఏసిఎస్ ఛైర్మన్ పాండురంగారెడ్డి, ఎడిఎ సునితా, మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, చర్లపటేల్ గూడ ప్రత్యేకాధికారి నవీన్ రెడ్డి, ఎంపిడిఓ వెంకటమ్మ, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ విమర్శలపై కాంగ్రెస్ మైనార్టీ నేతల ధ్వజం



:మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 21** :కాంగ్రెస్ పార్టీది గాంధీ పాలసీ అయితే.. బీఆర్ఎస్ పార్టీది గాడ్సే పాలసీ అని జేపీ దర్గా స్థానిక కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేతలు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తీరుపై మండిపడ్డారు. మంగళవారం జేపీ దర్గాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు, మాజీ దర్గా అభివృద్ధి అడ్వైజరీ కమిటీ సభ్యులు మహమ్మద్ ఖాలేద్, మహమ్మద్ నసీర్, సయ్యద్ హబీబ్, మహమ్మద్ ఖాజా, మహమ్మద్ వాజిద్, సయ్యద్ మహమ్మద్, మహమ్మద్ సందాని, మహమ్మద్ జిలానీ, సయ్యద్ రఫీక్, అబ్దుల్ ఖాదర్, మహమ్మద్ పాష, మహమ్మద్ అలీమ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్ తదితరులు మీడియాతో మాట్లాడారు. జేపీ దర్గాలో గత ప్రభుత్వం పదేళ్ల పాటు దర్గా అభివృద్ధిపై తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఇక్కడ ఎలాంటి అభివృద్ధి చేయలేదని వారు విమర్శించారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన రూ.50 కోట్ల రూపాయలు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు. అదేవిధంగా 50 ఎకరాల భూమి ఎక్కడ పోయిందని మీడియా సమావేశంలో నిలదీశారు. మాస్టర్ ప్లాన్ పేరిట మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అనేక రాజకీయాలు చేశారని విమర్శించారు.

స్థానిక వ్యాపారస్తులు అనేక మంది బీదల పొట్ట కొట్టేందుకు మాస్టర్ ప్లాన్ పేరిట ఎత్తుగడ వేశారని, స్థానిక వ్యాపారస్తులు, పేదలు తిరగబడడంతో డిజైన్ మార్పు పేరిట కాలయాపన చేసి ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. 50కి పైగా గొర్రె పొటేళ్లతో కందూర్ చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పి 2017లో ఇక్కడ మీడియా ముందు డ్రామాలు చేసి వెళ్లిపోయారని ఇప్పటి వరకు నయాపైసా కూడా ఇక్కడ అభివృద్ధి జరగలేదని విమర్శించారు.

ఆ తర్వాత మాస్టర్ ప్లాన్ డిజైన్ మార్చాలని మళ్లీ దర్గా వాసుల ముందుకు వచ్చి రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామని మాజీ హోంమంత్రి మహమూద్ అలీ చేత కంటి తుడుపు చర్యగా శంకుస్థాపన చేయించారని, ఆ తర్వాత ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడంతో వాళ్ల ఇంట్లో కూర్చున్నారని ఎద్దేవా చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే ఈ దర్గాలో అభివృద్ధి పనులు జరిగాయని, వాళ్ల చేపట్టిన ఆనవాళ్ల మాత్రమే ఉన్నాయని బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో చేసిన ఆనవాళ్లు ఏమిటో చూపించాలని డిమాండ్ చేశారు.

శంకర్ ఎమ్మెల్యే అయితే అంత అక్కసు ఎందుకు

ఎమ్మెల్యేగా గత ఎన్నికల్లో వీర్లపల్లి శంకర్ గెలుపొందడం బీఆర్ఎస్ నాయకులకు కంటగింపుగా మారిందని మైనార్టీ నేతలు విమర్శించారు. వెనకబడిన తరగతుల నుండి రాజకీయంగా ఒక్కో మెట్టు ఎదుగుతూ నేడు ఎమ్మెల్యేగా గెలుపొంది కనీవినీ ఎరుగని రీతిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ముందు సాగుతున్న వీర్లపల్లి శంకర్‌పై బీఆర్ఎస్ నాయకులు తమ అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు.

గతంలో కొంతమంది బీఆర్ఎస్ నాయకులతో చేతులు కలిపిన మసీవుల్లా ఖాన్ కాంట్రాక్టర్ ఫసియోద్దిన్‌తో కలిసి దర్గా నిధులను దోచేశారని ఆరోపించారు. వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా ఉన్న సమయంలో మసీవుల్లా ఖాన్ అండతో స్థానిక కాంట్రాక్టర్ ఫసియోద్దిన్ ప్రభుత్వానికి చెల్లించాల్సిన కాంట్రాక్టు డబ్బులు చెల్లించలేదని, రాష్ట్రంలో రెండు దర్గాలకు సంబంధించిన ఒక కోటి 50 లక్షల రూపాయలు బకాయి పడ్డారని, ఇందులో జేపీ దర్గా కూడా ఉందని, దీనిపై న్యాయపోరాటం కోసం స్థానిక జేపీ దర్గా నాయకులు కోర్టును ఆశ్రయిస్తే సదరు కాంట్రాక్టర్ రూ.25 లక్షలు పెనాల్టీ కూడా కోర్టు విధించిందని గుర్తు చేశారు. సీనియర్ నాయకుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లు కాలయాపన చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితర స్థానిక నాయకులు ఇప్పుడు దర్గా గురించి అకస్మాత్తుగా భక్తి, ప్రేమ నటిస్తుండడం దారుణమని మరోసారి తమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను విమర్శిస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.

## జెపి దర్గా అభివృద్ధి జాడలేదు, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తప్పు పట్టిన కాంగ్రెస్ నేతలు

**కొత్తూర్, జనవరి 21, ప్రభాతవార్త :** జేపీ దర్గాలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేతలు, బీఆర్ఎస్ పార్టీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ దర్గా అభివృద్ధి కమిటీ సభ్యుడు మహమ్మద్ ఖాలెద్ మాట్లాడుతూ.... దర్గా అభివృద్ధిని పక్కన పెట్టిన గత ప్రభుత్వాలు ప్రజల ఆవేదనకు కారణమయ్యాయని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పదవిలో ఉన్న సమయంలో దర్గా అభివృద్ధి కోసం మంజూరైన రూ.50కోట్ల నిధులు ఎలా ఖర్చుయ్యాయో చెప్పలేకపోయారని, మాస్టర్‌ప్లాన్ పేరుతో స్థానిక వ్యాపారస్థులకు నష్టం కలిగించారని ఆరోపించారు. నిధుల దుర్వినియోగం, 50ఎకరాల భూమి వివాదంపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. గతంలో అప్పటి సీఎం కేసీఆర్ జేపీ దర్గాలో రూ.50కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాలనని హామీ ఇచ్చిన, ఆ హామీని నిలబెట్టలేకపోయారని విమర్శించారు. మాజీ హోం మంత్రి మహ్మద్ అలీ చేత మాస్టర్‌ప్లాన్ పనుల శంకుస్థాపన మాత్రమే చేయించి, ఆ తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు సాగలేదని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుండటంతో బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహంతో తలెత్తుతుందన్నారు. వక్ఫ్‌బోర్డు చైర్మెన్‌గా మసీఉల్లాఖాన్, కాంట్రాక్టర్ ఫసీయుద్దీన్ కలిసి దర్గా నిధులను దుర్వినియోగం చేశారని ఈ విషయంలో కోర్టు కూడా సీరియస్‌గా స్పందించి కొంతమంది వ్యక్తులకు జరిమానా విధించిందని ఖాలెద్ గుర్తుచేవారు. జేపీ దర్గా అభివృద్ధికి అనేక హామీలు ఇవ్వబడ్డప్పటికి, స్థానిక ప్రజలు వాటిని నెరవేర్చడం కోసం ఇంకా ఎదురుచూస్తున్నారు. దర్గా అభివృద్ధి పేరుతో రాజకీయం కాకుండా, నిజమైన అభివృద్ధి చేపట్టాలని స్థానిక కాంగ్రెస్ మైనార్టీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మహ్మద్ నసీర్, సయ్యద్ హబీబ్, మహ్మద్ ఖాజా, సయ్యద్ మహ్మద్, మహ్మద్ నందాని, మహ్మద్ జిలాని, సయ్యద్ రఫీక్, మహ్మద్ వాజిద్, సయ్యద్ మహ్మద్, అబ్దుల్ ఖాదర్, మహ్మద్ పాషాఅ, మహ్మద్ అలీమ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరి లబ్ది కోసమే గ్రామ సభలు: ఎమ్మెల్యే శంకర్



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొత్తూర్, జనవరి 21, ప్రభాతవార్త** :కాంగ్రెస్ శ్రేయస్సు పథకాల అమలులో పూనుకుంది. ప్రజాసంక్షేమానికి కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల అమలుకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం కొత్తూర్ మున్సిపాలిటీ 1వ వార్డు కుమ్మరిగూడలో ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. సంక్షేమ పథకాల విషయాల్లో ఎవరివి ఇలాంటి రికమండేషన్ లేకుండా అందరికి సమానంగా చూసి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చేరేలా చూడాలన్నారు. గ్రామసభల ప్రత్యేకత ఈనెల 25 వరకు గ్రామసభలు నిర్వహించి, లబ్దిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే చేపడుతున్నారు. పథకాలకు అర్హులైన వారికి అవగాహన కల్పించి వారి పేర్లు జాబితాలో చేరేలా ప్రోత్సహించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పథకాల కోసం అర్హులైన వారు ఎటువంటి ఆందోళన లేకుండా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కాంగ్రెస్ పథకాల ప్రత్యేకతలు....

1.రైతు భరోసా: కేవలం సాగు భూములకు మాత్రమే అందజేయడం ద్వారా ప్రజాధానందుర్వినియోగం కాకుండా చూస్తున్నారు.

2.ఇందిరమ్మ ఇండ్లు : మొదటి విడుతలోనే అత్యంత నిరుపేదల కోసం నిర్మాణ పనులు చేపట్టారు. 3.ఆర్థిక భరోసా : భూమిలేని నిరుపేదలకు ఉపాధి హామీ పథకాలతో ఆర్థికంగా మద్దుతు. 4.కొత్త రేషన్ కార్డులు : గత పదేళ్లుగా రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్న లబ్దిదారులకు ఈ పథకం ఆశాజనకంగా నిలుస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో పేదలకోసం ఏ రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని వీర్లపల్లి శంకర్ విమర్శించారు. కాంగ్రెస్‌పథకాలు రాజకీయాలకతీతంగా మద్దతు పొందాల్సిˆవని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో ప్రజల భాగస్వామ్యం అత్యవసరమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జె.సుదర్శన్‌గౌడ్, ఉపాధ్యక్షులు బండారి భరత్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ మాధవిగోపాల్‌గౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, కె.సురేందర్, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శివశంకర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, మహేష్‌గౌడ్, పి.కృష్ణ, అక్కివేనిగూడ రాజు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, జిల్లావ్యవసాయాధికారి నరసింహారావు, ఏడీఏ రాజారత్నం, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సహకారంతో గ్రంథాలయాలకు మహర్దశ

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 21** : షాద్‌నగర్ నియోజకవర్గంలో గత తొమ్మిదేళ్ల పాలనలో గ్రంథాలయాల అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సహకారంతో ముందుకు సాగామని షాద్‌నగర్ మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మీ నరసింహ్మారెడ్డి వివరించారు. మంగళవారం బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. అదేవిధంగా కొందుర్గులో దాత సహకారంతో 671 చదరపు గజాల స్థలాన్ని సమకూర్చామని, కోటి రూపాయల పై చిలుకు నిధులను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ఆ నిధులు సరిపోవని మరికొన్ని నిధులు కావాలని అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చెప్పడంతో అక్కడ పనులు జరగలేదని పేర్కొన్నారు. అదేవిధంగా కేశంపేట మండలంలో రూ.10 లక్షలతో గ్రంథాలయ భవన మరమ్మతులు చేయించామని గుర్తుచేశారు. కొత్తూరు ఉమ్మడి మండలంలో కూడా రూ.98 లక్షలతో గ్రంథాలయ భవనాన్ని ఏర్పాటు చేశామన్నారు. కానీ తాము అధికారంలోకి వచ్చాక స్వయం ప్రతిపత్తిగా నిధులు సమకూర్చుకొని గౌరవప్రదంగా గ్రంథాలయాలను నిర్వహించామని అన్నారు. గ్రంథాలయ నిర్మాణాల సమయంలో కాంట్రాక్టర్ నాసిరకం కట్టడాలు చేపడితే వెంటనే విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసి నాణ్యమైన భవనం నిర్మించేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. గత పదేళ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా సరే గ్రంథాలయాలకు మహర్దశ కల్పించిన ఘనత బీఆర్ఎస్ నాయకులదేనని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ గ్రంథాలయ కమిటీ సభ్యులు అందె మహేశ్వర్, గాదె సుధాకర్, అందె జంగరాజ్, అల్లాడ శేఖర్, గడ్డం ఆంజనేయులు, మహమ్మద్ సలీం, మాంకా జగన్, అబ్దుల్ రవూఫ్, తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట



17వ వార్డులో కమ్యూనిటీ హాల్‌ని ప్రారంభించిన చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, జనవరి21, ప్రభాతవార్తః** నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పెద్ద పీట వేస్తున్నట్లు మున్సిపల్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులోని న్యూ హనుమాన్ నగర్ కాలనీలో మున్సిపల్ సాదారణ నిధులు 18.50లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో మున్సిపాలిటిని నంబర్‌వన్ స్దానంలో ఉంచుతానన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ది పథంలో నడిపించడానికి కృషి చేస్తానని అన్నారు. కాలనీ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్, వార్డు కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

### నూతన బిటీ రోడ్డు పనులను ప్రారంభించిన నాయకులు



నూతన బిటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

**బొంరాస్‌పేట్, జనవరి21, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల పరిధిలోని వడిచర్ల గ్రామపంచాయతీ నుండి ఊరేనికితాండ వరకు నూతనంగా మంజూరైన బిటీ రోడ్డు పనులను మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్ అధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. వడిచర్ల గ్రామం నుండి ఊరేనికితాండ వరకు నూతనంగా 1.25కోట్ల రూపాయలతో బిటీ రోడ్డు మంజూరు కావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు అంజిల్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, మల్లికార్జున్, దేశ్యానాయక్, నర్సిమనాయుడు, వ ల్లేష్, భీమయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 21, ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మహెక్ ఫాతిమా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి తెలిపారు. తెలగాంణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలలో జిల్లా స్థాయిలో ద్వితియ స్థానం సాదించి రాష్ట్ర స్థాయికి ఎంపికైట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహెక్ ఫాతిమాను పాఠశాల ఉపాధ్యాయురాలు మంజులను ఉపాధ్యాయులు కృష్ణ, సురేష్‌కుమార్‌రెడ్డి, రమేష్, రత్న, శ్యామలలు అభినందించారు.

### ఘట్టుమైసమ్మ హుండీ ఆదాయం రూ.2,23,298లు

**ఘట్‌కేసర్, జనవరి 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఘట్టుమైసమ ్మ జాతర సందర్బంగా హుండీ ద్వారా అమ్మవారికి రూ.2,23,298లు ఆదాయం వచ్చింది. ఘట్టుమైసమ్మగుట్ట దేవస్థానం కార్యాలయంలో దేవాదాయ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్, ఆలయ ఈఓ ఎల్.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు సమక్షంలో హుండీ లెక్కింపు జరిపారు. ఈసందర్బంగా భక్తులు పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ఆలయ ఆవరణలో పలు చోట్ల ఏర్పాటు చేసిన హుండీలలో డబ్బుల రూపేణా కానుకలు సమర్పించుకున్నారు. దేవాదాయ సిబ్బంది హుండీలలో భక్తుల నుంచి వచ్చిన డబ్బులను లెకి ్కంచగా రూ.2,23,298లు ఆదాయం వచ్చినట్లు ఈఓ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్, బేతాల నర్సింగ్‌రావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎర్రోళ్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, మామిండ్ల చిత్తారియాదవ్, బొక్క జంగారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉల్లి అంజనేయులు, కెవిఎల్‌జి ప్రసాద్, నార్ల మల్లేశ్‌యాదవ్, దేవాదాయ సిబ్బంది పాల్గొన్నారు.

### కేశవరం గ్రామంలో ఘనంగ జరిగిన శ్రీమల్లన్న జాతర

**శామీర్‌పేట, జనవరి 21, ప్రభాతవార్త:** కేశవరం గ్రామంలో శ్రీభ్రమరాంభ మల్లిఖార్జునస్వామి (శ్రీమల్లన్న) జాతర అంగరంగ వైభవంగ జరిగింది. మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలో శ్రీభ్రమరాంభ మల్లిఖార్జునస్వామి జాతర సందర్భంగ భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీమల్లన్నను దర్శించుకున్నారు. ఈ జాతర సందర్భంగ మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. జాతర సందర్భంగ అగ్నిగుండాలు, బోనాల సమర్పించే ఊరేగింపు కార్యక్రమం ఘనంగ జరిగింది. ఈ జాతర సందర్భంగ మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్ పాల్గొని పూజలు చేశారు. ఈ జాతరలో మండల, గ్రామ నాయకులు జి.మల్లేశ్‌గౌడ్, యు.బాల్‌రాంగౌడ్, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

### జగ్గంగూడ పాఠశాలలో జరిగిన ఆటల పోటీలు

**శామీర్‌పేట, జనవరి 21, ప్రభాతవార్త:** జగ్గంగూడలోని జీనియస్ గ్రామర్ హైస్కూల్ పాఠశాలలో వార్షికోత్సవం సందర్బంగ విద్యార్థులకు ఆటల పోటీలను ప్రారంభించారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ జీనియస్ గ్రామర్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ జె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ జె.కల్పనారెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ ఆంటోని ఎడ్విన్‌లు లాంఛనంగ ఆటల పోటీలను ప్రారంభించారు. జగ్గంగూడలోని పాఠశాల విద్యార్థులకు అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించారు. లాంగ్ జంప్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, స్కిప్పింగ్, షార్ట్‌పుట్, చెస్, క్యారం, వివిధ ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. స్కూల్ పిఇటి గౌతమ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 21, ప్రభాతవార్త:** గ్రామాలలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల, ఇంద్రానగర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇదివరకు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతుబరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు బరోసా పథకాలపై సర్వే నిర్వహించినట్లు ఆయన పెర్కొన్నారు. గ్రామాలలో నిర్వహించిన సర్వే వివరాలను గ్రామసభలలో వివరించనున్నట్లు ఆయన తెలిపారు. అభ్యంతరాలు ఉంటే గ్రామసభలో తెలుపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాజేందర్‌రెడ్డి, ఎఈఈ శ్రీకాంత్, ఎంపిఓ హన్మంత్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి, సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లకు కనీసవేతనం రూ.18వేలు ఇవ్వాలి

-యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కవిత

**ఇబ్రహీంపట్నం, జనవరి 21, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌ప్రభుత్వం గత ఎన్నికల్లో ఆశావర్కర్లకు ఇచ్చినహామీలను అమలు చేసి ఆశావర్కర్లకు కనీసవేతనం రూ.18వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఆశావర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కవిత ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఆశాల రాష్ట్రకమిటీ పిలుపుమేరకు మంగళవారం రంగారెడ్డిజిల్లా ఆశావర్కర్లు తుర్కయాంజాల్ నుండి రంగారెడ్డిజిల్లా కలెక్టరేట్‌వరకు ర్యాలీ చేపట్టారు. కాగా బొంగుళూరు వద్ద పోలీసులు ఆశాల ర్యాలీని అడ్డుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..కాంగ్రెస్‌ప్రభుత్వం ఆశాలసమస్యలు వెంటనే పరిష్కరించాలని లేదంటే స్థానికసంస్థల ఎన్నికల్లో తమసత్తా చూపిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశావర్కర్లకు కనీసవేతనం రూ.18వేలు, అదేవిధంగా చనిపోతే మట్టిఖర్చులు, ఎక్స్‌గ్రేషియా రూ.50లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ప్రభుత్వం కల్పించాలన్నారు. వచ్చేనెల ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ర్యాలీలో రంగారెడ్డిజిల్లా ఆశావర్కర్ల యూనియన్ కార్యదర్శి సునీత, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబు, డి.కిషన్, సిఐటియు జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, పెంటయ్య, ఈ.నరసింహ్మ, బుట్టి బాలరాజ్, సత్యనారాయణ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## బాధ్యతాయుత ప్రతిపక్షంగా మంచి నిర్ణయం

-రాష్ట్రసహకార యూనియన్ మాజీచైర్మన్ రాజా వరప్రసాద్

**షాద్‌నగర్, జనవరి 21, ప్రభాతవార్త:**
రైతులను, వ్యవసాయరంగాన్ని రాష్ట్రప్రభుత్వం పట్టించుకోకుండా దిక్కులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని దిశానిర్దేశంచేసేలా ప్రధానప్రతిపక్షంగా తమవంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతో రైతుసమస్యలపై ప్రతిపక్ష బిఆర్ఎస్ అధ్యయనకమిటీని రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ కెటిఆర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ సహకారయూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ హర్షం ప్రకటించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొంటూ అధ్యయనకమిటీ కన్వీనర్‌గా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డితో పాటు అనుభవజ్ఞులైన షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నియామకంపట్ల సంతోషం వ్యక్తంచేశారు. రైతుసమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడిగా, నేటికీ వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా ఉంటున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వల్ల కమిటీకి ఎంతోలాభం చేకూరుతుందని అన్నారు. రాష్ట్రరైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాదిపాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని ఈసందర్భంగా ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్రప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15వేల రైతు భరోసానుకూడా ఎగ్గొట్టడంవంటి ప్రధానమైన ఆర్థికసమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమపార్టీ దృష్టికివచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తుసరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సర్కారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతున్నారని ఆవేదనచెందారు. కాంగ్రెస్ అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్ర వ్యవసాయరంగం పూర్తిగా ఛిన్నాభిన్నమైందని విమర్శించారు.

## ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

-కొండాపూర్ వార్డుసభలో కౌన్సిలర్ల నిరసన



వార్డుసభలో మాట్లాడుతున్న
మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, జనవరి 21, ప్రభాతవార్త:**
ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన వార్డుసభల్లో నాలుగు పథకాలకు అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్‌పరిధిలోని 1నుంచి 6వార్డుల్లో మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల లబ్దిదారుల ఎంపికకు వార్డుసభలు నిర్వహించారు. స్థానికకౌన్సిలర్లు, వార్డు అధికారుల ఆధ్వర్యంలో వార్డు కార్యాలయాలు, సామాజిక భవనాల ఆవరణలో వార్డుసభలు నిర్వహించగా ప్రజలు దరఖాస్తులను అందజేశారు. 1వవార్డులోని కొంపూర్‌లో స్థానిక కౌన్సిలర్‌కు సమాచారం ఇవ్వకుండా ఇందిరమ్మకమిటీని ఎంపికచేయడం పట్ల కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, హేమలత, కోఆప్షన్ సభ్యులు శౌకత్‌మియాలు నిరసన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులకు తెలయకుండానే కమిటీలు ఏర్పాటుచేసి ఇష్టానుసారం వ్యవహరించడం సరికాదని మేనేజర్ వెంకట్‌రెడ్డితో వాగ్వివాదానికి దిగారు.

ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.చంద్రశేఖర్, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, నస్రీన్‌సుల్తానా, చిల్కూరి హేమలత, కడుపొల్ల మల్లేశ్, మేనేజర్ వెంకట్‌రెడ్డి, కోఆప్షన్‌సభ్యులు బొక్క సురేందర్‌రెడ్డి, ఎస్‌కె.శౌకత్ మియా, గడ్డిఅన్నారం మార్కెట్‌కమిటీ డైరక్టర్ చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, గిర్దావర్ సాయిరాం, వార్డు అధికారులు ఎ.మధుసూధన్, ఎ.సందీప్, ఎం.యాదేశ్, ఎ.మధు, ఎం.మల్లిఖార్జున్, కె.రాణి, మాజీసర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, విబి.వెంకట్‌నారాయణ, పడిగెం వెంకటేశ్వరరావు, వడ్లకొండశివయ్య, బొక్క జంగారెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, నాయకులు ఎండి.సిరాజుద్దిన్, ఇమ్మిడి యాదిరెడ్డి, బొక్క శ్రీనివాస్‌రెడ్డి, బొక్క సత్తిరెడ్డి, బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, నార్ల మల్లేశ్‌యాదవ్, వీరేశం, సూర్యనారాయణరావు, శశిధరణ్, జనగామ యాదగిరిరావు, సల్ల శివ, శశికళ, నాగరాజు, కట్ట రాజశేఖర్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీసభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

**రూరల్ మండలంలో..**
ఘట్‌కేసర్‌రూరల్ మండలం మాదారం, అంకుశాపూర్, మర్రిపల్లిగూడలో మంగళవారం గ్రామసభలు జరిగాయి. ఈసందర్భంగా ఘట్‌కేసర్ నాయబ్ తహశీల్దార్ రాజేందర్, ఎంపిఓ రవినాయక్, ఏఈఓ జగదీష్‌లు పాల్గొని ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులకు ఎంపిక అర్హులైన లబ్దిదారుల వివరాలు తెలియజేశారు. ఇంకా అర్హులు ఉంటే ఆధార్‌కార్డుతోపాటు సంబంధిత పత్రాలతో ధరఖాస్తు చేయాలని ఫారాలను అందజేశారు. మాజీసర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. పలుచోట్ల గతంలో దరఖాస్తుచేసుకున్నా తమకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు రాలేదని అసంతృప్తి వ్యక్తంచేశారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

-ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొక్క సత్తిరెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 21, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పలు సంక్షేమపథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఘట్‌కేసర్ ఇందిరమ్మకమిటీ సభ్యులు బొక్క సత్తిరెడ్డి అన్నారు. మంగళవారం ప్రజాపాలన వార్డుసభలు ప్రారంభమైన స ందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలమేరకు ఆరుగ్యారెంటీల అమలులో భాగంగా అర్హులైన నిరు పేదలకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12,000లు ఆర్థికసాయం అందజేస్తారని తెలిపారు. అర్హులైన పేదలు వార్డుసభల్లో దరఖాస్తు ఫారాలు పూరించి అధికారులకు అందజేయాలని సత్తిరెడ్డి కోరారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

-పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి

**పరిగి, జనవరి 21, ప్రభాతవార్త:**
వికారాబాద్‌జిల్లా పరిగిమండలంలోని గడిసింగాపూర్‌గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 26వతేదీ నుండి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రైతుభరోసా, రైతు ఆత్మీయభరోసా, నూతన రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని తెలిపారు.. ఎన్నికల్లో ఇచ్చిన 6హామీల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సకాలంలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, వ్యవసాయయోగ్యమైన భూములకు ప్రతి ఎకరాకు రూ.12000చొప్పున సంవత్సరానికి అందజేస్తామని, మొదటివిడతగా 6000రూపాయలను ఈనెల 26నుండి చెల్లిస్తారని పేర్కొన్నారు.. భూమిలేని కౌలురైతులకు ఉపాధిహామీపథకంలో 20రోజులు పనిచేసున్న కూలీలకు 6000రూపాయలను మొదటివిడతగా సంవత్సరానికి 12,000 రూపాయలను వారిఖాతాలలో జమచేస్తామని తెలిపారు. గడిసింగాపూర్‌గ్రామానికి కోటి 50లక్షల రూపాయల రైతుభరోసా వస్తుందని, పరిగి నియోజకవర్గంలో 3500ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని, పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేస్తామని అన్నారు. పరిగి నియోజకవర్గానికి 90కోట్ల రూపాయల నిధులు రైతుభరోసాపథకానికి విడుదల అవుతాయని, అర్హులజాబితాలో లేనటువంటి ప్రతి ఒక్కరు గ్రామసభలోకానీ, మండల కార్యాలయంలో కాని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఉచితబస్సు, రుణమాఫీ, ఉచిత కరెంటు, 500 రూపాయలకు వంటగ్యాస్ సిలిండర్, 10లక్షల ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ప్రభుత్వం అమలుచేస్తుందనితెలిపారు. కార్యక్రమంలో వికారాబాద్‌జిల్లా హౌసింగ్‌డైరెక్టర్ కృష్ణ, ఆర్డీఓ వాసుచంద్ర, ఎంపిడిఓ, మార్కెట్‌కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, వైస్‌చైర్మన్ అయోబ్, పిసిసిమెంబర్ నరసింహరావు, జిల్లా ఉపాధ్యక్షులు లాల్‌కృష్ణ, సత్యనారాయణ, వెంకటరాములు, కుడుముల వెంకటేష్, మాణిక్యం, వెంకన్న పాల్గొన్నారు.

## పథకాలకొరకు అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చు

-తహసీల్దార్ ప్రభులు



గ్రామసభ సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రభులు

**చౌడపూర్, జనవరి 21, ప్రభాతవార్త:**
రాష్ట్రప్రభుత్వం చేపట్టిన పథకాలకు అర్హులను ఎంపికచేసేందుకు మంగళవారం ప్రజాపాలన గ్రామసభ సమావేశాలు మండలపరిధిలోని పలుగ్రామాలలో ప్రారంభమయ్యాయి. మంగళవారం మండలపరిధిలోని బొర్ర హేమ్యనాయక్‌తండ గ్రామపంచాయతీలో మండలతహసిల్దార్ ప్రభులు ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డులు మార్పులుచేర్పులు, ఇందిరమ్మ ఇళ్లకు అర్హత ఉన్నవారిని ఎంపికచేస్తామని, పథకాలకొరకు ప్రజలు మళ్ళీ దరఖాస్తుచేసుకోవచ్చని తెలిపారు. మంగళవారం మండలపరిధిలోని కొత్తపల్లి, మందిపాల్, గోగ్యనాయక్‌తండ, అడవి వెంకటాపూర్ గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈసభలలో డిప్యూటీతాసిల్దార్ వెంకటాచారి, ఆర్.ఐ.లింగప్ప, సీనియర్ అసిస్టెంట్ రవి, కొత్తపల్లిలో ఎంపీఓ బద్రునాయక్, పంచాయతీ కార్యదర్శులు అనూష, బచ్చయ్య, స్వరూప, జగన్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రాణాలపై నిర్లక్ష్యం వద్దు

-షాద్‌నగర్ ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 21:**
రోడ్లపై తమవాహనాలు డ్రైవింగ్‌చేసే సమయంలో నిర్లక్ష్యం వహించకూడదని, సురక్షితమైన డ్రైవింగ్ ముఖ్యమని షాద్‌నగర్ ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ సూచించారు. షాద్‌నగర్‌పట్టణంలో జాతీయరోడ్డు భద్రత మాసోత్సవాలసందర్భంగా స్థానిక మోటార్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసు నేతృత్వంలో యువసత్తా యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో రక్తదానం, ఉచిత కంటి వైద్యశిబిరాలను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ సైబరాబాద్ పరిధిలో హెల్మెట్ ధరించకుండా బైక్‌నడిపిన 800మంది మృత్యువు పాలయ్యారని, కేవలం హెల్మెట్ కారణంగా ఇన్నికుటుంబాలు వీధినపడాల్సిన అగత్యం ఏర్పడిందని విచారం వ్యక్తంచేశారు. హెల్మెట్, సీట్‌బెట్టు పెట్టుకొని వాహనాలు నడపాలన్నారు. పరిమితికిమించి వేగంగా వాహనాలునడపడం సరికాదన్నారు. మైనర్లకు వాహనాలు అప్పగించవద్దని, మద్యంతాగి వాహనాలు నడపడం ప్రమాదకరమని అన్నారు. ఎంవిఐ వాసు మాట్లాడుతూ రోడ్లపై ప్రయాణిస్తున్న వాహనాలకుసంబంధించి డ్రైవర్లు క్రమంతప్పకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. అన్నిపత్రాలు వాహనంలో అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. డ్రైవర్లు కంటిపరీక్షలను క్రమంతప్పకుండా చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమానికి డ్రైవర్లు పెద్దఎత్తున తరలివచ్చి రక్తదానశిబిరంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచనతో రక్తదానశిబిరంలో కాంగ్రెస్ నాయకులు తుపాకుల శేఖర్, సీతారాం, శ్రీహరిగౌడ్, తదితరులు రక్తదానంచేసినట్లు తెలిపారు. యువసత్తా యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ డ్రైవర్లు సురక్షితమైన డ్రైవింగ్ చేయాలని, ఇతరుల ప్రాణాలను కూడా రక్షించాల్సిన పూర్తిబాధ్యత వారిపై ఉందన్నారు. గతంలోజరిగిన రోడ్డుప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నమయ్యాయని, కంటిముందే ప్రాణాలుకోల్పోయిన ఘటనలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏఎంవీఐ మహమ్మద్ ఫర్హాన్, హనీఫ్, సిబ్బంది వినయ్‌కుమార్, సంతోష్‌రెడ్డి, రాజేష్, భూపాల్, అశోక్, శ్రీకాంత్, ఎల్ లక్ష్మణ్, విజయేందర్‌రెడ్డి, జమీల్, బాగి పాల్గొన్నారు.

## ఇక షాద్‌నగర్‌లో ఆర్టీసీ బస్సులు ఆగుతాయ్

-మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 21:**
రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్‌పట్టణానికి వచ్చే ఇతరడిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు గతపదేళ్ల నుండి బైపాస్‌మీదుగా వెళ్లిపోతుండడంతో స్థానికప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో నేటినుండి ఆసమస్య తీరబోతుందని షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ మహమ్మద్ అలీఖాన్‌బాబర్ స్పష్టంచేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియాసమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ఏర్పాటు తర్వాత షాద్‌నగర్ పట్టణ బస్‌డిపోకు రాకుండా బస్సులు బైపాస్ మీదుగా వెళ్లిపోయేవని, దీనివల్ల స్థానికులు అనేక సందర్భాల్లో ఆందోళన, నిరసనలు వ్యక్తంచేశారని, గతప్రభుత్వం దీనిని పట్టించుకోలేదని స్పష్టంచేశారు. అందువల్ల షాద్‌నగర్‌పట్టణంనుండి మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వనపర్తికివెళ్లే ప్రయాణికులు సమయానికి బస్సులు దొరక్క ఇబ్బందులకు గురి అయ్యేవారన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో మొత్తం 15ట్రిప్పులు, ఒకడిపోనుండి రెండుట్రిప్పుల మేర ప్రయాణ సౌకర్యాన్ని నేటినుండి వినియోగించుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా నేడు ఆయాడిపోల బస్సుసేవలను ప్రారంభిస్తారని మహమ్మద్ అలీఖాన్ బాబర్ తెలిపారు. ఈసమావేశంలో కాంగ్రెస్‌నాయకులు రఘునాయక్, వీర్లపల్లి మహబూబ్, సయ్యద్ ఖదీర్, రమేష్, బచ్చలి నరేష్, శ్రీహరిగౌడ్, మల్లేష్, గంగనమోని సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి రాజేందర్‌ను కలిసిన బసవరాజుగౌడ్



బసవరాజుగౌడ్‌ను సన్మానిస్తున్న ఎంపి రాజేందర్

**ఘట్‌కేసర్, జనవరి 21, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌రూరల్ మండల బిజెపి అధ్యక్షులుగా నియమితులైన బసవరాజు గౌడ్ మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను కలిశారు. ఆయాగ్రామాల బిజెపి నాయకులతో కలిసి బసవరాజుగౌడ్ ఎంపి నివాసానికివెళ్లి మర్యాదపూర్వకంగా కలువగా ఈటల ఆయనను శాలువాతో సన్మానించారు. మండలంలో పార్టీ బలోపేతానికి అందరితోకలిసి సమన్వయంతో పనిచేయాలని ఎంపి సూచించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి, రాష్ట్రకార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, కొమ్మిడి శోభారాణి, రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, ఎస్‌సీ మోర్చ జిల్లా అధ్యక్షులు కప్పరగళ్ల కరుణాకర్, మాజీ మండల అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, నాయకులు గుండ్ల బాల్‌రాజ్, మేకల శంకర్, సాయిరాం, ఏనుగు మచ్చేందర్‌రెడ్డి, బెలే సురేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# రైతన్న కోసం యుద్ధం.. మన అంజన్న సిద్ధం

-రైతు ఆత్మహత్యలపై అధ్యయనానికి బిఆర్ఎస్ కమిటీ
-మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోరుకు సిద్ధం
-కమిటీ సభ్యులలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, జనవరి 21, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతులకోసం బిఆర్ఎస్ చేయబోతున్నయుద్ధానికి తాను సిద్ధం అంటున్నారు షాద్‌నగర్ మాజీఎమ్మెల్యే అంజయ్యయాదవ్. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు ఆత్మహత్యల అధ్యయనకమిటీలో ఆయనకూడా సభ్యుడిగా ఉన్నారు. బిఆర్ఎస్ అధిష్ఠానం అంజయ్య యాదవ్‌కు ఈపోరుబాటలో అవకాశం కల్పిస్తూ సభ్యునిగా చేర్చారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు మద్దతుగా జరుగుతున్న పార్టీ పోరాటంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యేగా పదేళ్లపాటు తనదైన ముద్రవేసిన అంజయ్యయాదవ్ ప్రస్తుతం మరోకొత్త అడుగు వేయబోతున్నారు. మాజీముఖ్యమంత్రి కెసిఆర్‌కు అత్యంతసన్నిహితుడిగా పేరున్న ఆయనను ఈజాబితాలో చేర్చడం, ఏడుపదులవయసులో కూడా నవయువకుడిలా ఆయన పోరుకు సిద్ధం కావడం విశేషం.

**ఏమిటి ఈ కమిటీ..?**
తెలంగాణరాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. గతంలో బిఆర్ఎస్‌ప్రభుత్వం రైతులకు రైతుబంధు కార్యక్రమాన్ని చేపట్టి పెట్టుబడులకు డబ్బులు ఇవ్వడం ద్వారా ఆత్మహత్యలను తగ్గించే ప్రయత్నంచేసింది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈపథకాన్ని రైతుభరోసాగా మార్చారు. కానీ ఏడాది గడిచినా ఇప్పటిదాకా ఈ పథకం అమలు జరగలేదు. దీంతో తెలంగాణ వ్యాప్తంగా పెట్టుబడిలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనే ప్రతిపక్షంచేస్తున్న ఆరోపణ. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా పోరు జరిపేందుకు కెసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఒకకమిటీని ఏర్పాటు చేసింది. మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈకమిటీ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో తిరిగి రైతులకు భరోసా ఇవ్వడమేకాకుండా, వారి ఆత్మహత్యలకు కారణాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తుంది. ఈకమిటీలో వీరితోపాటు మాజీమంత్రులు సత్యవతిరాథోడ్, జోగు రామన్న, పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీలు ఎంసి కోటిరెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలలో వై.అంజయ్యయాదవ్, బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్ సభ్యులుగా ఉన్నారు.

**రైతన్నకు అండగా అంజన్న...**
పల్లెసీమలో రైతుకుటుంబంలో పుట్టి చిన్నతనం నుంచి వ్యవసాయంలో ఆరితేరిన సిసలైన రైతు మాజీఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్. రైతులకు మద్దతుగా ముందుకుసాగుతున్న కమిటీలో ఆయనకు స్థానం ఇవ్వడంపట్ల హర్షం వ్యక్తం అవుతుంది. ఎందుకంటే రైతుల సాధకబాధకాలు పూర్తిగా తెలిసినవ్యక్తి అంజయ్యయాదవ్. ఎమ్మెల్యేగా పదేళ్లపనిచేసినా అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఆయన ఎక్కువగా గ్రామంలోనే గడిపేవారు. వ్యవసాయపనులు చేసుకుంటూ కాలక్షేపం చేసేవారు. ఇప్పటికీ ఆయన వ్యవసాయానికే తొలి ప్రాధాన్యత నివ్వడం విశేషం. అలాంటి నాయకుడిని ఈకార్యదీక్షకోసం ముందుకు నడిపించడం నిజంగా అభినందనీయమే. ఉద్యమనాయకుడిగా తొలిదశ నుండి కెసిఆర్ వెన్నంటి ఉండి తర్వాతకాలంలో ఎమ్మెల్యేగా పదేళ్లపాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో తనదైన ముద్రవేసిన అంజయ్యయాదవ్ ఈపాత్రని కూడా పార్టీ ఆదేశాలను శిరసావహించి చిత్తశుద్ధితో పనిచేస్తారనే నమ్మకం పార్టీలోనే కాదు ప్రజల్లోకూడా ఉంది. రైతులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వెయ్యబోయే అడుగులు ఎలా ఉంటాయనేది ఆసక్తికరంగా మారింది.

## ప్రజాపాలన దరఖాస్తులకు మరో ఛాన్స్

-గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ వెల్లడి



గ్రామసభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీనివాస్

**షాద్‌నగర్, జనవరి 21, ప్రభాతవార్త:**
రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు నేటినుంచి ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించనుందని వెలిజర్లగ్రామ ప్రత్యేకాధికారి శ్రీనివాస్ స్పష్టంచేశారు. ఇప్పటికే అర్హులజాబితా ఆయాగ్రామాలకు చేరిందని, తమపేర్లు రాలేదని కొందరు ఆందోళనవ్యక్తంచేసిన నేపథ్యంలో వారికి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అలాంటివారినుంచి గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈనాలుగుపథకాలకు సంబంధించి లబ్దిదారులను ఎంపికచేసి గ్రామసభల్లో ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఏవైనా అభ్యంతరాలుంటే తెలియజేసే వీలు కల్పించారు. నేటినుంచి 24వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, అర్హులైనవారికి రేషన్‌కార్డులు ఇచ్చేప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. కులగణన, సామాజిక, ఆర్థికసర్వే, పాత రేషన్‌కార్డుల జాబితా ఆధారంగా కొత్త రేషన్‌కార్డుల జారీకి ప్రాథమికజాబితా రూపొందించినట్లు పేర్కొన్నారు. అర్హతలున్నా ప్రభుత్వం ప్రకటించిన దానిలో తమపేర్లు లేకపోతే మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని స్పష్టంచేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ వాడ్యాల నరసింహ్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాజు, స్థానిక నాయకులు జాంగారి రవి, మట్ట వెంకటేష్, తుప్పరి శేఖర్, వెంకటేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వేయి గొంతులు-లక్ష డప్పుల కార్యకమాన్ని విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

**కొడంగల్, జనవరి 21, ప్రభాతవార్త:**
ఫిబ్రవరి7న జరిగే వేయి గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎ ర్రన్‌పల్లి శ్రీనివాస్, ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి సుభాష్ మాదిగ, సీనియర్ నాయకులు సోమశేఖర్, అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షులు యూ.రమేష్‌బాబు, డీవీఎంసీమెంబర్ కే.దస్తప్ప, దాము, రమేష్‌బాబు, మాజీ జడ్పీటీసీ పకీరప్ప, రాము తదితరులు పిలుపుని చ్చారు. మంగళవారం స్థానిక రెడ్డిబసిరెడ్డి ఫంక్షన్‌హాల్ ఎంఆర్‌పిస్ వివిధ ప్రజాసంఘాల ఆధ్వర ్యంలో కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేయి గొంతులు-లక్ష డప్పుల మహా ప్రదర ్శన కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని వివిధమండలాల ప్రజలు ఊరువాడ ఏకమై సామూహికంగా డప్పులు, వాయిద్యాలతో వేలాదిమందితో తరలిరావాలని పిలుపునిచ్చారు. మాదిగలు, మాదిగ ఉపకులాలు ఐక్యమత్యంతో ఎబిసిడివర్గీకణ సాధించేదిశగా కృషిచేయాలని పేర్కొన్నారు. కార ్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, మైలారం బసప్పలతోపాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభలు

**దుద్యాల్, జనవరి 21, ప్రభాతవార్త:**
మండలంలో ప్రజాపాలన గ్రామసభలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మండలపరిధిలోని అల్లిఖాన్‌పల్లి, లగచర్ల, ఎక్కచెరువుతండా, సాగారంతండా, ఈర్లపల్లిగ్రామాలలో నిర్వహించిన గ్రామసభల్లో ప్రభుత్వం అందించే రేషన్‌కార్డులకు సంబంధించిన మార్పులుచేర్పులు, కొత్త రేషన్‌కార్డులకు సంబంధించిన దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు, రైతుభరోసా, రైతు ఆత్మీయభరోసాకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈసందర్భంగా ప్రత్యేక అధికారి తహసిల్దార్ కిషన్‌నాయక్ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్నిపథకాలకు నిర్భయంగా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. మండలంలోని 5గ్రామపంచాయతీలలో మంగళవారం జరిగిన గ్రామసభలలో రైతుభరోసాకు మొత్తం 19దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసాకు 9, కొత్త రేషన్‌కార్డులకు 14, మార్పుచేర్పులకు 112, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కొరకు 14 దరఖాస్తులు రావడం జరిగిందని ఎమ్మార్వో కిషన్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఏవో హిమబిందు ఆయాగ్రామాల ఏఈవోలు భావన, మానికేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు మోహన్, అన్నపూర్ణ, ఏఎంసి వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, నాయకులు శ్రీశైలం గౌడ్, ఎల్లప్ప, రామకృష్ణ, పోల్కంపల్లి కృష్ణ పాల్గొన్నారు.

## కళాశాల నిర్మాణానికి రూ.51 వేల విరాళం

**షాద్‌నగర్, జనవరి 21, ప్రభాతవార్త:**
షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి కృషిచేస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపుతో పలువురు దాతలు స్పందిస్తున్నారు. ఈనేపథ్యంలో ఫరూఖ్‌నగర్‌మండలం వెలిజర్ల గ్రామానికిచెందిన కాంగ్రెస్‌నాయకుడు దేవగిరి కృష్ణ కళాశాల భవన నిర్మాణానికి రూ.51వేల విరాళాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శంకర్ దాత దేవగిరి కృష్ణను అభినందించారు. ఈకార్యక్రమంలో వెలిజర్లగ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ చాకలి నర్సింహులు, జాంగారి జంగయ్య, ఈరమోని రాజు, జాంగారి రవి, కావలి జగన్, తుప్పరి శేఖర్, కటికెల తిరుపతియాదవ్, మట్ట వెంకటేష్ గౌడ్, చిన్న శివరాజ్‌గౌడ్, దిర్షణం వెంకటేష్, జనుముల యాదయ్య, ఎండీ అనర్వర్, దొడల శ్రీనివాస్‌యాదవ్, శక్రునాయక్ పాల్గొన్నారు.

## కెటిఆర్‌కు పగలే చుక్కలు చూపిస్తాం..!

**షాద్‌నగర్, జనవరి 21, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కార్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు చూసి ఓర్వలేక రైతుల్లో ప్రజాదరణ కోల్పోతామని అభద్రతతో ప్రతిపక్ష బిఆర్ఎస్‌పార్టీ రైతులపై మొసలికన్నీరు కారుస్తుందని రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ మహమ్మద్ అలీఖాన్‌బాబర్, గిరిజనవిభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్‌లు విమర్శించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ ఇచ్చిన రేవంత్ సర్కార్ ప్రాబల్యం వల్ల బిఆర్ఎస్ అభద్రతాభావంలో పడిందని, ఆలోటు పూడ్చుకునేందుకు కెటిఆర్, హరీష్‌రావు డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్‌పాలనలో సబ్సిడీలు ఎత్తివేసి, అదేవిధంగా నాసిరకమైన ప్రాజెక్టులుకట్టి వారి జీవితాలతో చెలగాటమాడారని, వారి పుణ్యాన రైతులు గత ఏడాది ఆత్మహత్య చేసుకున్నారని కాంగ్రెస్ నాయకులు దుమ్మెత్తి పోశారు. బిఆర్ఎస్ బూటకపుకమిటీలను ప్రజలు నమ్మబోరని స్పష్టంచేశారు. రేవంత్‌రెడ్డిసర్కార్ కెటిఆర్‌కు పగలేచుక్కలు చూపిస్తుందని అన్నారు. గతంలో రాష్ట్ర అభివృద్ధిపేరిట విదేశాల్లో పర్యటించిన కెటిఆర్ ఇప్పుడు రేవంత్‌రెడ్డి విదేశాల్లో రాష్ట్ర అభివృద్ధికోసం పర్యటిస్తుంటే కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని అన్నారు. ఈమీడియా సమావేశంలో వీర్లపల్లి మహబూబ్, సయ్యద్ ఖదీర్, రమేష్, బచ్చలి